## మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి



అధికారులతో సర్టిఫికెట్లు పొందిన యువత

యైటింక్లయిన్ కాలనీ జనవరి 9: వృత్తి విద్యా కోర్సుల్లో శిక్షణ పొందిన మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలని, ఆర్జీ–2 ఇన్‌చార్జి జీఎం శ్రీనివాస్ రెడ్డి సూచించారు. సింగరేణి యాజమాన్యం ఆర్జీ–2 సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో జ్యూట్ బ్యాగ్, ఫ్యాషన్ డిజైనింగ్, లైట్ మోటర్ వెహికల్ డ్రైవింగ్ శిక్షణ పొందిన వారికి మంగళవారం సర్టిఫికెట్లు ప్రదానం చేసి మాట్లాడారు. యాజమాన్యం బొగ్గు ఉత్పత్తితోపాటు ప్రభావిత గ్రామాల యువతకు వృత్తి విద్యా కోర్సుల్లో శిక్షణనందిస్తూ ప్రోత్సహిస్తున్నదన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి రవీందర్, డీజీఎం(పా) రాజేంద్రప్రసాద్, పర్యావరణ అధికారి సురేశ్‌బాబు, డీవైపీఎం వేణుగోపాల్, సర్పంచులు వెంకటేశ్, శంకర్, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ నరేందర్ రెడ్డి, ఏఐటీయూసీ నాయకుడు ప్రకాశ్ పాల్గొన్నారు.

## నిత్యాన్నదానానికి వంద రోజులు

- లయన్స్ క్లబ్ -23 కేడర్‌కు ప్రశంసల వెల్లువ




లయన్స్ క్లబ్ ప్రతినిధులను సన్మానిస్తున్న డిస్ట్రిక్ట్ గవర్నర్, అధ్యక్షురాలు

కోల్‌సిటీ, జనవరి 9: లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం మహిళా కార్యవర్గం ఆధ్వర్యంలో ప్రారంభించిన నిత్యాన్నదానం మంగళవారం నాటికి వంద రోజులు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో వంద రోజుల వేడుక నిర్వహించారు. క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్లు రాజిరెడ్డి, వెంకట్రాంరెడ్డి ముఖ్యతిథిగా హాజరై పీఎస్‌టీలు తానిపర్తి విజయలక్ష్మి, కళావతి, మనీషాలను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో కో–ఆర్డినేటర్ రామస్వామి, గంగాధర్, తిలక్ చక్రవర్తి, మనోజ్ అగర్వాల్, గోపాల్‌రావు, లయన్స్ క్లబ్ స్ఫూర్తి అధ్యక్షుడు గోపాల్ రావు, లయన్స్ శతాబ్ది అధ్యక్షుడు ముకుంద రెడ్డి, లయన్స్ గోదావరి ఉమెన్ అధ్యక్షురాలు పద్మ పాల్గొన్నారు.

## విశ్వభారతి విద్యార్థులకు బంగారు పతకాలు




సాధించిన పతకాలు, సర్టిఫికెట్లతో విజేత విద్యార్థులు

జ్యోతినగర్, జనవరి 9: ఈ నెల 7న పరకాలలో జరిగిన ఇంటర్ స్టేట్ కరాటే పోటీల్లో ఎన్టీపీసీలోని విశ్వభారతి పాఠశాల విద్యార్థులు హర్షిత్, గౌతమ్, విష్ణువర్ధన్‌లు బంగారు పతకాలు సాధించారు. మంగళవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విజేతలను పాఠశాల చైర్మన్ యాదగిరిగౌడ్, హెచ్‌ఎం తిరుపతిగౌడ్, ప్రిన్సిపాల్ ప్రవీణ్‌కుమార్, కరాటే మాస్టర్ మొండయ్య అభినందించారు



మాట్లాడుతున్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె అరుణశ్రీ

# సమ్మక్క-సారలమ్మ జాతరకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే అరుణశ్రీ

పెద్దపల్లి, జనవరి 9: సమక్క–సారలమ్మ జాతరకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే అరుణశ్రీ అధికారులను ఆదేశించారు. మంగళవారం రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్‌లాల్‌తో కలిసి సమీకృత కలెక్టరేట్‌లో సమ్మక్క జాతర ఏర్పాట్లపై సింగరేణికాలరీస్, ఎన్టీపీసీ, రామగుండం మున్సిపాలిటీ, రెవెన్యూ, బోర్డు సభ్యులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఫిబ్రవరి 21–24 వరకు నిర్వహించే జాతరకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా కట్టుదిటమైన ఏర్పాట్లు చేయాలన్నారు. జాతర ప్రదేశాలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి డిపార్ట్‌మెంట్ల వారీగా కార్యాచరణ తయా రు చేయాలని సూచించారు. పారిశుధ్య నిర్వహణకు అదనపు సిబ్బందిని నియమించాలన్నారు. జాతరకు సింగరేణి, ఎన్టీపీసీ నిధులు మంజూరు చేసేలా చూడాలన్నారు. జాతరకు క్షేత్రస్థాయిలో తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో మరో సమావేశం నిర్వహించాలని సూచించారు. జాతర సమయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు ఎప్పటికప్పుడూ పరిష్కరించాలన్నారు. శ్యామ్‌ప్రసాద్‌లాల్ మాట్లాడుతూ.. జిల్లాలో రెండేండ్లకోసారి సమ్మక్క జాతర ఘనంగా జరుగుతుందన్నారు. జాతర గ్రౌండ్ శుభ్రం చేయాలని, రోడ్డు నిర్మాణం, ఐరన్ బారికేడ్లు, హుండీల తయారీ, విద్యుత్ సరఫరా, ఆలంకరణ, సమ్మక్క–సారలమ్మ గద్దెలు నిర్మించాలన్నారు. వైద్య సిబ్బంది, 108 వాహనం, మందులు అందుబాటులో ఉంచాలన్నారు. ఫైర్ ఇంజిన్ 24 గంటలు అందుబాటులో ఉంచాలన్నారు. జాతర జరిగే ప్రాంతాలకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులు నడపాలని ఖని డిపో మేనేజర్‌కు సూచించారు. జాతర పరిసరాల్లో అనుమతి లేని మద్యం దుకాణాలు మూసి వేయాలని, పోలీసులు భద్రతా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. సమావేశంలో రామగుండం కార్పొరేషన్ మేయర్ అనిల్ కుమార్, ఏసీపీ తుల శ్రీనివాస్ రావు, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్, ఎక్సైజ్ శాఖ అధికారి మహిపాల్‌రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్‌కుమార్ , గోదావరిఖని ఆర్టీసీ డిపో మేనేజర్ నాగభూషణం, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### మాదక ద్రవ్యాల నియంత్రణకు
## కట్టుదిట్టమైన చర్యలు

- అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్‌లాల్

పెద్దపల్లి, జనవరి 9: జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్‌లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, డ్రగ్స్‌తోపాటు, గుట్కా, గంజాయి, మాదకద్రవ్యాలు, సిగరెట్ మొదలగు చెడు అలవాట్లకు యువత దూరంగా ఉండాలని సూచించారు. యువత చెడు అలవాట్ల వైపు ఆకర్షితులైతే వచ్చే నష్టాలు, కుటుంబంలో తల్లిదండ్రులు, కుటుంబీకులు పొందే దుఃఖంపై వివరిస్తూ విస్తృత ప్రచారం చేయాలన్నారు. మాదకద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సెలింగ్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలని వైద్యారోగ్యశాఖ అధికారులకు సూచించారు. జిల్లాలో గంజాయి సాగు జరుగకుండా వ్యవసాయ విస్తరణ అధికారులతో తనిఖీ చేయించాలని,ఎక్సైజ్ అధికారులకు సూచించారు. అటవీ భూములు పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలన్నారు. ఏసీపీ తుల శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ, మాదక ద్రవ్యాలు, సైబర్ నేరాలను నియంత్రించేందుకు ప్రజలు తమ వంతు సహకారం అందించాలన్నారు. కార్యక్రమంలో మంథని ఆర్డీవో హనుమానాయక్, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి ప్రమోద్ కుమార్, డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ కార్తీక్ భరద్వాజ్, ఎక్సైజ్ శాఖ అధికారి మహిపాల్‌రెడ్డి, వ్యవసాయ, విద్యా శాఖాధికారులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ విజ్ఞాన సదస్సుకు విద్యార్థి ఎంపిక



వెనీల

రామగిరి జనవరి 9 : హర్యానాలోని ఫరీదాబాద్‌లో జరిగే ఇండి యా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్ట్‌కు హైదరాబాద్ సీఎంఆర్‌ఇంజినీర్ కళాశాల (కండ్లకోయ)లో ఇంజినీరింగ్ చదువుతున్న కల్వచర్ల విద్యార్థి సైండ్ల వెనీల ఎంపికైంది. ఈనెల 17న నుంచి 20 వరకు నిర్వహించే ఫెస్ట్‌లో సైన్స్ లిటరేచర్‌పై ప్రసంగించనున్నది.

### హుండీ లెక్కింపు

జూలపల్లి, జనవరి 9 : మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం హుండీ లెక్కించగా రూ. 34,121 ఆదాయం వచ్చినట్లు ఆలయ కమిటీ సభ్యులు వెల్లడించారు. ఇక్కడ ఉప సర్పంచ్ మహేశ్, మాజీ సర్పంచ్ మల్లేశం, నాయకులు సత్యం, స్వామి, రమేశ్, వజ్రారెడ్డి, పర్శయ్య, అర్చకుడు ఉద్దండ నవీన్ పాల్గొన్నారు.

### 11న ఉచిత నేత్రవైద్య శిబిరం

జూలపల్లి, జనవరి 9 : పెద్దపల్లిలోని అమర్‌చంద్ కల్యాణ మండపంలో 'లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి' ఆధ్వర్యంలో ఈ నెల 11న ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షుడు సాదుల వెంకటేశ్వర్లు తెలిపారు. శిబిరానికి వచ్చేవారు ఆధార్, తెలుపు రేషన్ కార్డు వెంట తెచ్చుకోవాలని సూచించారు.

### అవార్డు గ్రహీతకు సన్మానం

రామగిరి, జనవరి 9: ఇటీవల రాష్ట్ర మంత్రి చేతుల మీదుగా సావిత్రీబాయి పూలే అవార్డు అందుకున్న కల్వచర్లకు చెందిన ప్రకృతి వైద్య నిపుణురాలు డా.శరణ్యను బీఎస్పీ నాయకులు మంగళవారం సెంటినరీకాలనీలో శాలువాతో సన్మానించారు. మండల శాఖ అధ్యక్షుడు రేణుకుంట్ల మల్లేశ్, కన్నూరి రవి పాల్గొన్నారు.

### సమ్మక్క గద్దెల నిర్మాణం

రామగిరి, జనవరి 9: రత్నాపూర్‌లోని సింగరవేని రవి యాదవ్ ఇంటి ఆవరణలో మంగళవారం సమ్మక్క సారలమ్మ గద్దెల నిర్మాణాలకు భూమి పూజ చేశారు. ఇక్కడ సర్పంచ్ పల్లె ప్రతి మ–పీవీ రావు, ఎంపీటీసీ ధర్ముల రాజసంపత్, సందవేన కుమార్ ఉన్నారు.

### రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షురాలిగా తిరుపతమ్మ

కోల్‌సిటీ, జనవరి 9: రా మగుండం కా ర్పొరేషన్ ఏరి యా రేషన్ డీ లర్ల సంఘం నూతన అధ్యక్షురాలిగా మామిడి తిరుపత మ్మ అంకూస్ ను ఎన్నుకున్నారు. మంగళవారం రామగుండం ఏరియా రేషన్ డీలర్ల సమావేశంలో ఏకగ్రీవంగా ఈ ఎన్నిక జరిగింది.

### లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని ఉమెన్స్ ఆవిర్భావం

కోల్‌సిటీ, జనవరి 9: లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండంకు అనుబంధంగా లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని ఉమెన్ ఏర్పాటైంది. గోదావరిఖనిలో జరిగిన సెమినార్‌కు క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ హనుమాండ్ల రాజిరెడ్డి ముఖ్యతిథిగా హాజరై నూతన ఉమెన్‌క్లబ్ కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. అధ్యక్షురాలుగా బాలసాని పద్మ, సెక్రటరీగా ఏలేశ్వరం శ్రీలత, కోశాధికారిగా కంకణాల శ్రీదేవిని నియమించారు. కార్యక్రమలో లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు తానిపర్తి విజయలక్ష్మీగోపాల్‌రావు, స్ఫూర్తి అధ్యక్షుడు గోపాల్‌రావు, మగువ అధ్యక్షురాలు డా.లక్ష్మీవాణి, ప్రతినిధులు ముకుందరెడ్డి, స్వామి గౌడ్, శ్రీనివాసరావు, చంద్రమౌళి, డా.అశోక్‌కుమార్, జయప్రకాశ్, రామస్వామి, రాజేశ్వరరావు, బుచ్చిరెడ్డి, సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

### రాష్ట్ర మంత్రిని కలిసిన సింగరేణి ఆర్జీ-3 జీఎం

రామగిరి, జనవరి 9: రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును మంగళవారం సింగరేణి ఆర్జీ–3 జీఎం సుధాకర్‌రావు కలిశారు. ఈసందర్భంగా ఓసీపీ–2 ప్రాజెక్టు విస్తరణ, అక్కేపల్లిలో భూసేకరణ, బిట్టుపల్లి ఆర్‌అండ్ ఆర్ కేంద్రం సంబంధించిన వివరాలు మంత్రికి వివరించారు. మంత్రిని కలిసిన వారిలో సెక్యూరిటీ అధికారి లక్ష్మీనారాయణ, ఎస్టేట్ అధికారి ఐలయ్య, డిప్యూటీ మేనేజర్ కోల శ్రీనివాస్ తదితరులున్నారు.

### ఏఐటీయూసీ సంతాపం

గోదావరిఖని, జనవరి 9: సింగరేణి కాసిపేట మైన్‌కు చెందిన ఓవర్‌మాన్ మచ్చ రమేశ్ మృతిపట్ల ఏఐటీయూసీ ఆర్జీ–1 బ్రాంచ్ కార్యదర్శి స్వామి, ఆరెల్లి పోచం మంగళవారం సంతాపం ప్రకటించారు. ఆయన మృతిపట్ల ఒక కార్మిక సంఘం సామాజిక మాధ్యమాల్లో ఇష్టం వచ్చినట్లు ప్రకటనలు ఇవ్వడాన్ని ఏఐటీయూసీ ఖండిస్తుందని తెలిపారు. సింగరేణి సంఘం పోరాటంతోనే రమేశ్ కుటుంబంకు న్యాయం జరిగిందన్నారు.



కుమ్మరికుంటలో నగదు అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

### పూర్వ విద్యార్థుల చేయూత

జూలపల్లి, జనవరి 9 : కుమ్మరికుంటకు చెందిన సంది కవిత జూలపల్లిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1994–1995లో పదో తరగతి చదివింది. ఇటీవల కవిత అనారోగ్యంతో మృతిచెందింది. మంగళవారం తోటి విద్యార్థులు కవిత కుటుంబాన్ని పరామర్శించి 'భాస్కర' స్వచ్ఛంద సేవా సంస్థ తరపున రూ.10 వేల నగదు అందించి ఉదారతను చాటుకున్నారు. ఇక్కడ ఎంపీటీసీ తమ్మడవేని మల్లేశం, నాడెం మల్లారెడ్డి, తొగరు శ్రీనివాస్, కొండపల్లి సతీశ్, పూరెల్ల గంగయ్య, కోడూరి శ్రీనివాస్, తిరుపతి, కంకణాల శ్రీనివాస్ ఉన్నారు.

## విరిగిన విద్యుత్ స్తంభం

- పట్టించుకోని అధికారులు



రోడ్డు పక్కన విరిగి పడి ఉన్న విద్యుత్ స్తంభం

ముత్తారం, జనవరి 9: మండల కేంద్రంలోని కాసర్లగడ్డ వెళ్లే ప్రధాన రహదారి పక్కన ఉన్న విద్యుత్ స్తంభం నాలుగు రోజుల క్రితం గుర్తు తెలియని వాహనం ఢీకొని ధ్వంసమైంది. దీంతో విద్యుత్ సరఫరా నిలిపివేసిన విద్యుత్ సిబ్బంది నాలుగు రోజులైనా పునరుద్ధరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. నాలుగు రోజుల నుంచి విద్యుత్ స్తంభం రోడ్డుపై ఉండడంతో అటుగా వెళ్లే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

### అదనపు కలెక్టర్ తనిఖీలు

ముత్తారం, జనవరి 9: లక్కారం ప్రభుత్వ పాఠశాలలో మనఊరు మనబడి కార్యక్రమంలో చేపట్టిన అభివృద్ధి పనులను అదనపు కలెక్టర్ అరుణశ్రీ మంగళవారం తనిఖీ చేశారు. విద్యార్థుల చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ప్రజాపాలన దరఖాస్తుల డాటీ ఎంట్రీని పరిశీలించారు. ఇక్కడ ఎంపీడీవో కలికోట శ్రీనివాస్, ఎంపీవో వేణుమాధవ్ ఉన్నారు.

### గుడుంబా స్థావరాలపై దాడులు

కాల్వశ్రీరాంపూర్, జనవరి9: పెగడపల్లి, తారుపల్లి, పందిల్ల గ్రామాల్లో గుడుంబా స్థావరాలపై మంగళవారం దాడులు నిర్వహించినట్లు ఎక్సైజ్ పోలీసులు తెలిపారు. 350 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి, 13 లీటర్ల గుడంబాను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పెగడపల్లికి చెందిన దున్న పోతుల కనకమ్మ, సంపంగి మల్లయ్యపై కేసు నమోదు చేసి, అరెస్ట్ చేసినట్లు పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

బిల్డింగ్ అమ్మబడును



★కరీంనగర్‌లోని కొత్త యాస్వాడ హరిహర రోడ్ నెంబర్.2 గ్రౌండ్ ఫ్లోర్ ఓపెన్ ఫస్ట్ ఫ్లోర్ 2BHK ఉత్తరం ఫేసింగ్. 30 ఫీట్ రోడ్డు. గల బిల్డింగ్ అమ్మబడును. సంప్ర|| సెల్: 9848034203.
NTK-317328

CHANGE OF NAME
★I, POTU PRASAD S/o. LINGAM R/o. 1-2-190, Krishna nagar, Jagtial, T.S have Changed my name as POTHU PRASAD, S/o. LINGAM
NT-319323

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

- పెద్దపల్లి సీఐ బర్ల అనిల్‌కుమార్



మాట్లాడుతున్న సీఐ అనిల్‌కుమార్

పెద్దపల్లి టౌన్, జనవరి 9: ఆరు గ్యారెంటీల పథకాల కోసం దరాఖాస్తు చేసుకున్న లబ్ధిదారులను మోసం చేయడం కోసం సైబర్ నేరస్తులు సిద్ధంగా ఉన్నారని వీటిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పెద్దపల్లి సీఐ బర్ల అనిల్‌కుమార్ సూచించారు. మంగళవారం సీఐ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. యూపీఐ పిన్ నంబర్, ఓటీపీ, ఆధార్ కార్డు, ఏటీఎం కార్డు చివరి నాలుగు నంబర్లు చెప్పాలని, క్రెడిట్ కార్డు కోసం ఫోన్లు వస్తే ప్రజలు రెస్పాన్స్ కావద్దని తెలిపారు. మోసపూరిత ఫోన్ కాల్స్‌కు సమాచారం ఇవ్వకూడదని, వివరాలు తెలియజేస్తే బ్యాంక్ ఖాతాలో ఉన్న డబ్బులు మాయం అవుతాయని చెప్పారు. బ్యాంకు అధికారులు ఫోన్ చేయరనే విషయాన్ని ప్రజలు తెలుసుకోవాలన్నారు. ఆరు గ్యారెంటీల పేరు మీద ఓటీపీ చెప్పాలని కాల్స్ వస్తే చెప్పకూడదని తెలిపారు. గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే పోలీసులుకు లేదా డయల్ 100కు ఫోన్ చేయాలని కోరారు.

ధర్మారం, జనవరి 9: సైబర్ మోసాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ సత్యనారాయణ సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని సాధన జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల పోలీసు శాఖ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఇక్కడ ప్రిన్సిపాల్ కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

### డీవైడీజీకి సింగరేణి జీఎం స్వాగతం

గోదావరిఖని, జనవరి 9: డీవైడీజీ (ఎలక్ట్రికల్) అజయ్ సింగ్‌కు సింగరేణి ఆర్జీ–1 జీఎం చింతల శ్రీనివాస్ స్వాగతం పలికారు. మంగళవారం ఆర్జీ–1 బంగ్లాస్ ఏరియాకు వచ్చిన ఆయనకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఆర్జీ–1లో నిర్వహించే ఎలక్ట్రికల్ సేఫ్టీ, ఇంటరాక్టివ్ సెషన్ కోసం వచ్చిన వారిని సాదరంగా ఆహ్వానించారు. ఇక్కడ జీఎం సేఫ్టీ సాంబయ్య, ఎస్‌వోటూ జీఎం రామ్మోహన్, ఏజీఎం పర్సనల్ లక్ష్మీనారాయణ, రామ్మూర్తి పాల్గొన్నారు.

### వేంకటేశ్వరస్వామి ఆలయంలో దీపోత్సవం

జ్యోతినగర్, జనవరి 9: ధనుర్మాసం సందర్భంగా ఎన్టీపీసీ టౌన్‌షిప్‌లోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం గోదాదేవి–రంగనాయకుల స్వామి దీపోత్సవం వైభవంగా జరిగింది. అర్చకుడు విష్ణు సహస్రనామ పూజలు నిర్వహించారు. దీపోత్సవంలో దేవతామూర్తులు భక్తులను ఆకట్టుకున్నాయి. ఇక్కడ అర్చకులు వానమామలై రామాచార్యులు, భరద్వాజ్, రాజనరేంద్ర శర్మ. కమిటీ సభ్యులు ఉన్నారు.

### సింగరేణి నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

గోదావరిఖని, జనవరి 9: సింగరేణి సంస్థకు సంబంధించి 2024 సంవత్సర క్యాలెండర్‌ను ఆర్జీ–1 జీఎం చింతల శ్రీనివాస్ మంగళవారం జీఎం కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్‌వోటూ జీఎం రామ్మోహన్, ఏజీఎం లక్ష్మీనారాయణ, కిరణ్‌బాబు, ఆంజనేయ ప్రసాద్, ఆంజనేయులు, శ్రీధర్, మదన్‌మోహన్, బాలసుబ్రహ్మణ్యం, నాగేశ్వర రావు, శ్రావణ్‌కుమార్, రాజు తదితరులున్నారు.

### ఓసీపీ-2ను సందర్శించిన డిప్యూటీ డైరెక్టర్ జనరల్

రామగిరి, జనవరి 9: సింగరేణి ఓసీపీ–2 ప్రాజెక్టును మంగళవారం డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ (ఎలక్ట్రికల్) అజయ్ సింగ్ సందర్శించారు. ప్రాజెక్టు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి ఓసీపీ–2కు సంబంధించి ఉత్పత్తి, రవాణా, భవిష్యత్ ప్రణాళికల గురించి అడిగి తెలుసుకున్నారు. ఓసీపీ–2 గనిలో ఉద్యోగం చేసినప్పటి అనుభవాలు పంచుకొని సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రీజియన్ సేఫ్టీ జీఎం సాంబయ్య, ఇన్‌చార్జి జీఎం రాధాకృష్ణ, ఏజీఎంలు ఎలీషా, సీతారామం, రాజేందర్, వెంకటరమణ, రామారావు, నాగరాజు ఉన్నారు.

### ప్రమాదాల నివారణపై అవగాహన

గోదావరిఖని, జనవరి 9: సింగరేణి ఆర్జీ–1 జీడీకే–11వ గనిలో ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి జీఎం సేఫ్టీ గురువయ్య మంగళవారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏజెంట్ శ్రీనివాస్, గని మేనేజర్ నెహ్రూ, ఎలీషా, వెంకటరమణ, మల్లేశం, రాజబాబు, హనుమాండ్లు ఉన్నారు.

### ఆర్థిక ఇబ్బందులతో లారీ డ్రైవర్ ఆత్మహత్య

పెద్దపల్లి రూర ల్, జనవరి 9: కు టుంబ పరిస్థితుల నేపథ్యంలో చేసిన అప్పుల బాధ భ రించలేక భూషనవేని శ్రీనివాస్‌గౌడ్ (40) ఆత్మహత్య కు పాల్పడిన ఘటన పెద్దకల్వలలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి.. గ్రామానికి చెందిన శ్రీనివాస్‌గౌడ్ లారీ డ్రైవర్‌గా పని చేస్తూ జీవనం సాగిస్తునపానడు. గత రెండేళ్లుగా ఆర్థికపరమైన ఇబ్బందులతో బాధపడుతున్న శ్రీనివాస్ ఇంట్లో ఎవరూలేని సమయంలో ఫ్యాన్‌కు ఉరేసుకున్నాడు. గమనించిన భార్య సుమలత బంధువులకు సమాచారం చేరవేసింది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతుడికి కొడుకు, కూతురు ఉన్నారు. సుమలత ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మహేందర్ యాదవ్ తెలిపారు.

### అడిషనల్ కలెక్టర్‌ను కలిసిన జీఎం

గోదావరిఖని, జనవరి 9: పెద్దపల్లి అడిషనల్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్‌లాల్‌ను సింగరేణి ఆర్జీ–1 జీఎం చింతల శ్రీనివాస్ కలిశారు. ఈ మేరకు మంగళవారం పూలబొకే ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

### వైభవంగా అయోధ్య అక్షింతల శోభాయాత్ర

మంథని/మంథని రూరల్/ఓదెల/ ముత్తారం, జనవరి 9: మంథని పట్టణంతో పాటు పలు గ్రామాల్లో అయోధ్య శ్రీ రాముడి అక్షింతలతో భక్తులు మంగళవారం శోభాయాత్ర నిర్వహించారు. ట్రస్టు నిర్వాహకులు కొత్త శ్రీనివాస్, గర్రెపల్లి వెంకన్న, కనుకుంట్ల స్వామి, శ్రీరామ కాలనీ వాసులున్నారు.

ఓదెల మండలం హరిపురంలో ఇంటింటికీ పంపిణీ చేశారు. సర్పంచ్ గుండేటి మధు, పెద్దపల్లి ఏఎంసీ డైరెక్టర్ అమ్ముల భిక్షపతి, నాయకులు మహేందర్, రాజు, పద్మ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ముత్తారం మండల కేంద్రంలోని హనుమాన్ ఆలయంలో రాముని అక్షింతలకు పూజలు నిర్వహించారు. ఇప్పలపల్లి హనుమాన్ ఆలయ కమిటీ సభ్యులు, రాజిరెడ్డి, హరీశ్, రాకేశ్,నిఖిల్ తదితరులు ఉన్నారు.

## గంజాయి తరలిస్తున్న ఒకరి అరెస్టు



గంజాయి తరలిస్తున్న వ్యక్తితో పోలీసులు

సుల్తానాబాద్‌రూరల్, జనవరి 9 గర్రెపల్లి వద్ద గంజాయి తరలిస్తున్న వ్యక్తిని మంగళవారం టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. గంజాయి అక్రమ రవాణా జరుగుతుందనే నమ్మదగిన సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ ఎస్ఐ ప్రసాద్ తన సిబ్బందితో గర్రెపల్లి వద్ద తనిఖీలు నిర్వహించారు. అనుమానాస్పదంగా ఒక వ్యక్తి కనబడడంతో తనిఖీ చేయగా 1.750 కిలోల డ్రై గంజాయి దొరికింది. దీని విలువ దాదాపు రూ. 35వేయిల వరకు ఉంటుందన్నారు. అతడిని అదుపులోకి తీసుకుని విచారించగా బసంత్‌నగర్ మండలం కుక్కల గూడూరుకు చెందిన నలిమెల వినోద్‌గా గుర్తించారు. ఒడిశాలో గుర్తు తెలియని వ్యక్తి వద్ద గంజాయి కొనుగోలు చేసి పెద్దపల్లి, సుల్తానాబాద్ ప్రాంతాల్లో స్టూడెంట్స్, యువతకు విక్రయిస్తున్నట్లు తెలిసింది. నిందితుడిని సుల్తానాబాద్ పోలీసు స్టేషన్‌లో అప్పగించారు.

## విజ్ఞానయాత్రకు విద్యార్థులు



విజ్ఞాన యాత్రకు వెళ్లిన విద్యార్థులు

మంథని, జనవరి 9: పట్టణంలోని కృష్ణవేణి పాఠశాల విద్యార్థులు మంగళవారం విజ్ఞాన యాత్రకు బయలుదేరారు. చదువుతో పాటు సంస్కృతి, సంప్రదాయాలు, మహనీయుల చరిత్ర వంటివి తెలియాలనే ఉద్దేశ్యంతో వరంగల్‌లో పర్యాటక ప్రాంతాలుగా ఉన్న వెయ్యి స్తంభాల గుడి, భద్రకాళి దేవాలయం, రుద్రమదేవికోట తదితర ప్రాంతాలకు విద్యార్థులను తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు వాటి చరిత్రను విద్యార్థులకు వివరించారు. పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### ఆదర్శ పాఠశాలల్లో ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవాలి

పెద్దపల్లి కమాన్, జనవరి 9 : తెలంగాణ రాష్ట్ర ఆదర్శ పాఠశాలల్లో 2024–25 విద్యా సంవత్సరంలో 6వ తరగతిలో అడ్మిషన్ పొందుటకు, 7వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లలో ప్రవేశం కోసం ఫిబ్రవరి 22లోపు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి మాధవి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారికి ఏప్రిల్ 7న అడ్మిషన్ టెస్టు ఉంటుందన్నారు. 6వ తరగతి కి ఏప్రిల్ 7న ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, 7వ తరగతి నుంచి 10వ తరగతిలో ప్రవేశం కోసం ఏప్రిల్ 7న మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ఓసీ విద్యార్థులకు రూ. 200, ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగులు, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులు రూ.125 అడ్మిషన్ ఫీజు చెల్లించాలని, వివరాలకు ఆదర్శ పాఠశాలల వెబ్‌సైట్ htpp://telanganams.cgg.gov.inను సందర్శించాలని డీఈవో పేర్కొన్నారు.

### బ్యాక్‌లాగ్ సీట్ల కోసం..

పెద్దపల్లి కమాన్, జనవరి 9 : బీసీ గురుకులాల్లో బ్యాక్ లాగ్ సీట్ల ప్రవేశ పరీక్షకు ఫిబ్రవరి 15లోపు దరఖాస్తు చేసుకోవాలని వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ ప్రాంతీయ సమన్వయ అధికారి గౌతమ్‌కుమార్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాలకు www.mjptbcwreis. telangana. gov.in లేదా www.mjptbcwreis.cgg.gov.in వెబ్‌సైట్లలో సంప్రదించాలని సూచించారు.